జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
శుక్రవారం, ఫిబ్రవరి 27, 2026






## కృష్ణానది తీర ప్రాంతాలలో అలివి వలల మాఫియాకు

# ముగింపు ఎప్పుడు



**కొల్లాపూర్ ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి**



పెంట్లవెల్లి మండలం మల్లేశ్వరం గ్రామంలో కృష్ణానది తీరాన అలివి మాఫియా దళారి యాజమాన్యం స్థానిక దళారుల యజమాన్యం మధ్యలో బలైపోతున్న వైజాగ్ యువకులు.కూలి పనికి వచ్చిన అమాయక యువకులకు పని భారము ఎక్కువయ్యి. కృష్ణానదిలో అలివి పట్టు వల లాగాలని వచ్చిన యువకులకు చెబితే యువకులకు లాగపోతే చిత్రహింసలకు గురి చేస్తున్న వైజాగ్ దళారుల యజమాన్యం వారికి సపోర్టు స్థానిక దళారుల యజమాన్యం, అమాయక యువకులను వైజాగ్ నుండి తెలంగాణ ప్రాంతానికి తోలుకో వచ్చి కృష్ణా నదిలో చేపల వల పట్టు లాగడానికి ఎన్నో చిత్రహింసలకు గురి చేస్తున్న అలవి బ్రోకర్ దంద యాజమాన్యం. ప్రభుత్వాలు మారిన పాలకవర్గాలు మారిన అలవి దందాకు ముగింపు పలికే నాటుడే లేడా. కృష్ణా నదిలో పట్టు అలివి వలలను లాగడానికి తీసుక వచ్చిన వైజాగ్ యాజమాన్యం,యువకులను ప్రతి రోజు చిత్రహింసలకు గురి ఏం చేస్తున్నారని

# ఇంటర్ పరీక్ష కేంద్రాలను తనఖీ చెసిన కలెక్టర్ బాదావత్ సంతోష్

**-పరీక్షలు పూర్తి అయ్యేవరకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి**
**-పరీక్ష కేంద్రాలలో అన్నీ సదుపాయాలు కల్పించాలి**
**-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



**నాగర్ కర్నూల్ : ఫిబ్రవరి 26ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ఇంటర్ ద్వితీయ సంవత్సరం లాంగ్వేజ్ మొదటి పేపర్ పరీక్ష ప్రక్రియను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. పరీక్షలు పూర్తయ్యే వరకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని,ఎటువంటి అవకతవకలు జరగకుండా సజావుగా నిర్వహించాలని,పరీక్షా కేంద్రాలలోని తరగతి గదులను సందర్శించి,విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాస్తున్నారా అనే అంశాన్ని పరిశీలించారు.విద్యార్థులకు తాగునీరు, లైట్లు,ఫ్యాన్లు,మెడికల్ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయా అని జిల్లా

## జోగులాంబ గద్వాలకు కలెక్టర్‌గా

# షేక్ రిజ్వాన్ భాష


రిజ్వాన్ బాషా షేక్

**జనగామ అభివృద్ధికి నాంది పలికిన ప్రజాహిత అధికారి**

గద్వాల ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి ప్రతినిధి):ప్రజా సంక్షేమాన్ని ఆకాంక్షిస్తూ ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి చేరవేయడంలో ముందుండే అధికారి గా పేరు గాంచిన రిజ్వాన్ భాషా షేక్ ఈ నెల 27న జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు.జనగామ జిల్లా కలెక్టర్‌గా రెండేళ్లపాటు సేవలందించిన ఆయన,జిల్లా అభివృద్ధి,సంక్షేమ పథకాల సమర్థ అమలులో కీలక పాత్ర పోషించారు. జనగామ జిల్లాను రాష్ట్ర,జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా చేయడంలో ఆయన విశేష కృషి చేశారు."మన జిల్లా-మన నీరు"అనే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టి, వివిధ శాఖల సమన్వయంతో పెద్దఎత్తున ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టి నీటి సంరక్షణ,పర్యావరణ పరిరక్షణలో ఆదర్శంగా

### కృష్ణానది తీర ప్రాంతాలలో అలివి వలల మాఫియాకు

# ముగింపు ఎప్పుడు

స్థానిక ప్రజల సమాచారం అలివి పట్టు దళారులు తతంగం అంత పంట పొలాల యజమానులు రోజు వాళ్లు పెట్టె చిత్రహింసలను చూస్తూనే ఉన్నాను ఈ విషయాన్ని పలుసార్లు అలివి దందా చేసే యజమానులకు వివరించాము. అయినా మళ్లీ రెడ్డొచ్చా మొదలుపెట్టే అన్న మాదిరిగానే కొనసాగుతూ ఉన్నది, కృష్ణానది తీరా ప్రాంతాలలో చాలామంది వైజాగ్ యువకులు చిత్ర హింసలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారని స్థానిక ప్రజల ఆరోపణలు. పని భారం ఎక్కువై పారిపోతున్న వైజాగ్ యువకులను పట్టుకొని చాలా చిత్రహింసలకు గురి చేస్తున్న దళారి అలివి దందా యజమాన్యం. ఇలా కొన్ని నెలల కిందట జరిగితే ప్రభుత్వం చేరదీసి చార్జీలతో సహా వారి సొంత ఊరి గమ్యం చేరుకునేదాకా ప్రభుత్వము వారి ఖర్చులు భరిస్తూ వాళ్లకు సహకరిస్తుంది. ఇలా ఎన్నోసార్లు కొల్లాపూర్ డివిజన్ ఆర్డీవో గారు వైజాగ్ యువకులను వారి సొంత ఊరికి ప్రభుత్వ డబ్బులతో పంపించినట్లు వివరించారు. ఇంత తతంగం జరుగుతుంటే మత్స్యశాఖ అధికారి యంత్రాంగం ఎక్కడ పనిచేస్తుందో అని స్థానిక గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. తల్లి ప్రేమను నోచుకోని వైజాగ్ యువకులు వాళ్ల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న అలివి దందా దళారుల మాఫియా,ఈ మాపీయకు ముగింపు పలికే నాథుడే లేడా స్థానిక ప్రజల ఆవేదనలు ప్రభుత్వానికి వ్యక్తం చేశారు. మొన్న నిన్న ఈరోజు రేపు ఇదే పరిస్థితిగా కృష్ణా నది తీరాన పట్టువల దందా మాఫియా దళారుల వ్యవస్థ కొనసాగుతూనే ఉన్నది, అనంతరం అమాయక వైజాగ్ యువకుల ప్రాణాలు పోతూనే ఉన్నాయి పట్టించుకోని ప్రభుత్వం పాలకవర్గం ఎవరు లేరా రారా. కానీ ఇంత జరుగుతున్న ప్రభుత్వానికి తెలిసిన తెలియనట్లు వ్యవహరిస్తుంది చూసి చూడనట్లు మత్స్యశాఖ అధికార యంత్రాంగం కూడా వ్యవహరిస్తుంది. అనంతరం ఇలాంటివి ఎన్నోసార్లు జరుగుతే వైజాగ్ యువకులను పట్టుకొచ్చి విచారణ చేయగా వాళ్లను తోలుకొచ్చిన వారి పేర్లు కూడా చెప్పారు. అయినా అలివి మాఫియాను అంతం చేసే యంత్రం పుట్టలేదు.పట్టువల మాఫియా కు

తెలంగాణకు సగం ఆంధ్రకు సగం కృష్ణానదిలో బార్డర్ల పంచాయతీ పెట్టుకున్న అలివి మాఫియా యజమానులు. ఇది ఇలా ఉండగా గ్రామములో స్థానిక ముదిరాజ్ కుటుంబాల జాలర్లకు చేపల ఉపాధి కనుమరుగు అవుతున్నదని స్థానిక ప్రజల ఆవేదనలు ప్రభుత్వానికి వ్యక్తం చేశారు, కృష్ణానది పక్కన

చేపలు పట్టే జాలర్లకు వలలు చేపల పుట్టీలు

గతంలో ప్రభుత్వాలు క్రాప్ లోను సొసైటీ కింద జాలర్లకు లోను సదుపాయాలు కల్పించారు.గ్రామాలలో జాలర్లకు జీవన ఉపాధి ఉండేది,రాజకీయ నాయకుల అండదండలతో

రెచ్చిపోతున్న అలవి మాఫియా దళారులు.కృష్ణా నదిలో చేప పిల్లల లను వదిలేది రాజకీయ నాయకులే,అలివి దందా మాఫియాకు సపోర్ట్ చేసేది రాజకీయనాయకులే,గ్రామంలో 20 మంది లేక 30 మంది బ్యాచిలుగా ఏర్పడి ఒక టీం గ్రూపు గా 20 గ్రూపులగా ఏర్పడతారు

ఒక గ్రూపు అలవి వల

అమ్ముకుంటే ధర 20 లక్షలు.20 గ్రూపులు కలిసి అమ్ముకుంటే వచ్చే అమౌంటు మొత్తం 2 కోట్లు ఒక గ్రామంలోనే రెండు కోట్లు వస్తే మిగతా

50 గ్రామాలలో అలివి వలలను అమ్ముకుంటే వచ్చే రూపాయలు మొత్తం 200 కోట్లు. ఇది

నాలుగు నెలలలోనే 200 కోట్ల ఆదాయం 52 గ్రామాల పైన ఉంటుంది. ఈ విషయం ప్రభుత్వాలకు తెలియదా తెలిసినా తెలియనట్లు వ్యవహరిస్తున్న పాలకవర్గం ప్రభుత్వం.

కృష్ణా నది తీర ప్రాంతాల్లో 50 గ్రామాలలో నాలుగు నెలలకు అలివి వల పైన వచ్చే ఆదాయం 200 కోట్లు ఇలా ప్రతి సంవత్సరం అలివి వలను అమ్ముతూనే ఉంటారు తెలిసిన మత్స్యశాఖ అధికారుల దృష్టికి తెలుసు అయినా అలివి మాఫియా దందా దళారుల అరాచకాలు ముగింపు లేదు. అనంతరం కృష్ణానది తీరాన ఉన్న ప్రాంతాలలో అలివి వలలను సముద్రలో వేసి చేపలు పట్టుకుంటున్న అలివి మాఫియా ఇలా జరగడం నవంబర్ నెల నుండి మొదలుపెడితే ఫిబ్రవరి నెల వరకు అలివి దళారుల వ్యవస్థ విచ్చలవిడిగా నడుస్తూ ఉంటాయి. పెంట్లవెల్లి మండలం మల్లేశ్వరశీ మంచాలకట్ట గ్రామాలలో ఎక్కువగా కొనసాగుతాయి కొల్లాపూర్ మండలం సోమశిల అమరగిరి చిన్నంబావి మండలం వెల్లటూరు అయ్యవారిపల్లి చెల్లపాడు బెక్కెం గూడెం గడ్డ బసాపురం ప్రాంతాలలో విపరీతంగా కొనసాగుతాయి, ఇందులో భాగంగా ఒక గ్రామంలో నుండి 25 మందికి ఒక బ్యాచిగా ఏర్పడి కృష్ణానదిలో పట్టువలను లాగుతారు. ఇది గతంలో ఉండేది, అనంతరం వైజాగ్ నుండి దళారీలు తెలంగాణకు వచ్చి గ్రామాలలో లక్షలకు లక్షలు పెట్టి అలీవివలలా పట్లను కొనుక్కుంటారు. ఆంధ్ర వైజాగ్ దళారీలు గ్రామా దళారీలతో కొని అలివి వల పట్లను లాగుతారు. ఇది ఇలా ఉండగా అలివి పట్టు ధర వచ్చేసి 10 లక్షలకు లేక 20 లక్షలు పెట్టి వైజాగ్ దళారి స్థానిక దళారులతో కొంటాడు. అలా గ్రామంలో 20 గ్రూపులగా ఉన్న మంది అలివి పట్లను వైజాగ్ దళారీలకు అమ్ముతారు. గ్రామాలలో అన్ని గ్రూపులు కలిసి వైజాగ్ దళారికి అమ్ముతే వచ్చే డబ్బులు రెండు కోట్ల పైచిలుకగా ఉంటుంది.ఇలా ఒక్క గ్రామానికి మాత్రమే రెండు కోట్లు ఆదాయం ఉంటే మరి 50 గ్రామాల ఆదాయం ఎంత ఉంటుందో ఆలోచించండి నియోజకవర్గంలో ఉన్న 50 గ్రామాలలో నాలుగు నెలల లోనే అలివి వలల పైన మొత్తం200 కోట్లు. ఇలా ప్రతి సంవత్సరం ప్రతి గ్రామాలలో కొనసాగుతుంది. అనంతరం ఇలా ఎన్నో సంవత్సరాలుగా గ్రామాలలో దళారీల వ్యవస్థ ఆగడాలు నడుస్తున్నాయి ఇది గ్రామ కంఠం వారికి కొత్త కాదు ప్రభుత్వ అధికార యంత్రాంగానికి కొత్త కాదు, దీనికి ముగింపు చెప్పే నాథుడు లేదని గ్రామ ప్రజలు ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నారు.

అనంతరం


గ్రామశీలో

జీవన ఉపాధి లేక వలసలు వేరే ఊరులకు జీవన ఉపాధికి పోతుంటారు అలా పోవడానికి కారణం ఎవరు అంటే విశాఖపట్నం నుండి వచ్చిన వైజాగ్ దళారీలే కారణమని స్థానికంగా ఉన్న ప్రజలు వివరిస్తున్నారు. ఇప్పటికైనా ఇలా అలివి మాఫియా ఆగడాలను అరికట్టాలని రాష్ట్ర ప్రభుత్వము నిర్ణయం తీసుకొని వైజాగ్ దళారులను తరిమేయాలని గ్రామ ప్రజలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామంలో ముదిరాజ్ జాలర్లు గతంలో కృష్ణానదిలో వేసే వలలు ఐదు ఏళ్ల వల 15 ఏళ్ల వలలు ఉండేది, ముదిరాజ్ ఆ వలను తీసుకొని ఉదయాన ఐదు గంటలకు లేచి చేపల పుట్ట చేతి తెడ్డు పట్టుకో కృష్ణా నదిలోకి వెళ్లి వలను వేసేవారు, మరుసటి రోజున మళ్లీ ఉదయాన ఐదు గంటలకు లేచి పుట్ట వేసుకొని కృష్ణాన దిలో వెళ్లి వేసిన వలలో చేపలు ఉన్నాయా లేవా అని చూసే వారు.ఒకవేళ చాపలు వస్తే ఆ చేపలను మండల పరిధిలో ఉన్న చాపల కేంద్రం యజమానికి 1 కిలో 100 రూపాయల చొప్పున చేపల కేంద్రం యజమానికి అమ్ముకుంటారు. అలా గ్రామాలలో ముదిరాజ్ కుటుంబాలు జీవన ఉపాధి కొనసాగించే వారు. ఇప్పుడు వైజాగ్ దళారులు ముదిరాజ్ కుటుంబాల నోట్లో మన్ను కొడుతున్నారు, అనంతరం ప్రభుత్వం వీళ్లను తరిమికొట్టాలి మళ్లీ గ్రామాలలో చేపల పుట్ట ముదిరాజు కుటుంబాలకు జీవన ఉపాధి కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని గ్రామ ప్రజలు కోరడమైనది. గతంలో ప్రభుత్వాలు క్రాప్ లోను ముదిరాజులకు ఇచ్చేది,

కానీ మళ్ళీ ఇప్పుడు గ్రామాలలో విచ్చలవిడిగా అలివి వలలు నడుస్తున్నా

ఈ విషయాన్ని గ్రామంలో జీవన ఉపాధి కొరకు ఆకలి మంటతో ముదిరాజ్ కుటుంబాలు మృత్య శాఖ అధికారులకు తెలిపినచో అధికారులు వచ్చి అలివి వలలను తీసుకువెళ్తారు. అలా తీసుకపోయినా వలలను మరసటి రోజున మళ్లీ వలలను తెచ్చి యధావిధిగా కృష్ణానదిలో కొనసాగిస్తారు,

అధికారులకు గ్రామంలో ఉన్న దళారుల సహకారం ఉంటుంది, మరియు రాజకీయ నాయకుల అండదండలు గ్రామ దళారులకు ఉంటుంది. కాబట్టి జిల్లా మత్స్యశాఖ అధికారుల చేతికి ముడుపులు చెల్లించి ఊరు పొలిమేర దాటకుండా గ్రామ దళారులు కాపాడుకుంటారు, అనంతరం కృష్ణా నదిలో అలివి వల వేస్తే అగ్గిపుల్లతో సహా బయటికి వస్తుంది కాబట్టి చిన్న చేప ఎదుగుదల ఉన్న సమయంలో అలివి వలను వేస్తే చిన్న చాపలు చిక్కుకొని బయటికి వస్తున్నా యి, కాబట్టి పెద్ద చాపలకు ఎదుగుదల లేక జాలర్లకు కృష్ణా నదిలో చాపలు దొరకటం లేదు ముదిరాజ్ కుటుంబాలకు చేపల జీవన ఉపాధి లేక గ్రామాలలో ఇబ్బందులు పడుతున్న ముదిరాజ్ కుటుంబ,లు ప్రభుత్వాలు మారిన మంత్రులు మారినా ఎమ్మెల్యేలు మారినా చేపలు పట్టే జాలర్లు బ్రతుకు మాత్రం మారలేదు.1998 సంవత్సరం లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హాయములో నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రి.ప్రతి పల్లెలో చేపలు పట్టే జాలర్లకు వల చాపల పుట్టి క్రాప్ లోను సొసైటీ క్రిందా ఇచ్చి గ్రామాలలో చేపలు పట్టేవారికి జీవన ఉపాధికల్పించారు.ఇలా గతంలో కానీ ఇప్పుడు వైజాగ్ దళారుల చేతులలో విచ్చలవిడిగా నడుస్తున్న అలవి వలల మాఫియాకు అంతులేదు ముదిరాజ్ బిడ్డలకు జీవన ఉపాధి కొరకు కృష్ణానదిలో చేప పిల్లలను ప్రభుత్వాలు వదులుతా2రు. అనంతరం రాజకీయ నాయకులు పేపర్లో టీవీలలో అడ్వటైజ్మెంట్ కొరకే అలా చేస్తారు, చేప పిల్లలను సముద్రంలో వదిలేది వాళ్లే సముద్రతీరాన అలివి మాఫియా లారీలకు చెప్పేది వాళ్లే ఇలా వాళ్ళు చేస్తున్నప్పుడు మధ్యతరగతి కుటుంబాలకు జీవన ఉపాధికి గ్రామాలలో ఎలా దొరుకు తుందని స్థానిక గ్రామ ప్రజలు ప్రభుత్వానికి ఆవేదనలు వ్యక్తం చేశారు.



# ఇంటర్ పరీక్ష కేంద్రాలను తనఖీ చేసిన కలెక్టర్ బాదావత్ సంతోష్

ఇంటర్మీడియెట్ అధికారిని ప్రశ్నించారు.సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయా అని తనిఖీ చేసి,కంట్రోల్ రూం నుండి ప్రతి పరీక్షా గదిని పరిశీలించి,ప్రశ్నా పత్రాలను నిర్ణీత సమయానికే తెరిచారా? నిర్ణయించిన సమయం తర్వాత ఐదు నిమిషాల లోపు విద్యార్థులను అనుమతించారా? వంటి అంశాలపై కళాశాల సిబ్బందితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.జిల్లా వ్యాప్తంగా నేటి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం లాంగ్వేజ్ మొదటి పేపర్ పరీక్ష కు 5,968 విద్యార్థులకు గాను 5,806 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 107 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ తెలిపారు.కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి వెంకటరమణ తదితరులు ఉన్నారు.

# జోగులాంబ గద్వాలకు కలెక్టర్‌గా షేక్ రిజ్వాన్ భాష

నిలిచారు.ఈ కృషికి గాను 2025 నవంబర్ 18న ఢిల్లీలో జరిగిన 6వ జాతీయ జల అవార్డుల కార్యక్రమంలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీ.ఆర్.పాటిల్ చేతుల మీదుగా"జల్ సంచయ్-జన్ భాగీధారి 1.0" అవార్డు,"జల్ ప్రహరీ సమ్మాన్"పురస్కారాలు అందుకున్నారు.సమాచార హక్కు చట్టం అమలులో ప్రతిభ కనబరిచి,దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించినందుకు గాను 2025 అక్టోబర్ 9న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా జిల్లా స్థాయి ఉత్తమ అవార్డును అందుకున్నారు.అలాగే 2026 జనవరి 25న జరిగిన 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఎన్నికల నిర్వహణలో పారదర్శకత,సమర్థత ప్రదర్శించినందుకు ఉత్తమ జిల్లా పురస్కారాన్ని కూడా స్వీకరించారు.విద్యా రంగంలోనూ జనగామ జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారు.దేశవ్యాప్తంగా నిర్వహించిన ఎం ఏ ఎస్-2024 సర్వేలో జనగామ జిల్లా విద్యార్థులు ప్రతిభ కనబరిచి విశిష్ట స్థానాలు సాధించగా,2025 సెప్టెంబర్ 5న గురుపూజోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.జనగామ జిల్లాలో సంక్షేమ పథకాల అమలుపై నిరంతర పర్యవేక్షణ,అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించడం ద్వారా ప్రజలకు సేవలు సమర్థవంతంగా అందేలా చేశారు.జిల్లాను పలు రంగాల్లో ముందంజలో నిలిపిన ఆయన జోగులాంబ గద్వాల జిల్లాకు బదిలీ కావడం అక్కడి ప్రజలకు శుభపరిణామంగా భావిస్తున్నారు.అక్షరాస్యతలో వెనుకబడిన జోగులాంబ గద్వాల జిల్లాలో విద్యా రంగ అభివృద్ధితో పాటు అన్ని రంగాల్లో సర్వతోముఖ ప్రగతికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తమవుతోంది.నీతి ఆయోగ్ ఆధ్వర్యంలోని ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో గట్టు మండలం ఎంపికైన నేపథ్యంలో నిర్దేశిత లక్ష్యాలను శాతం వంద సాధించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తారని భావిస్తున్నారు.పారదర్శక పాలన, అంకితభావంతో విధి నిర్వహణలో గుర్తింపు పొందిన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జోగులాంబ గద్వాల జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తారని జిల్లా ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# డ్రైవర్లకు కంటి పరీక్షలు తప్పనిసరి






- డీఎస్పీ పల్లె శ్రీనివాస్
- విజయవంతంగా ముగిసిన కంటి వైద్య శిబిరం

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గురువారంనిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ సందర్భంగా డి.ఎస్.పి పల్లె శ్రీనివాస్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న , ఆటో లారీ డ్రైవర్లు 107 మంది ఉచిత కంటి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవడం జరిగిందని ఆయన వ్యాఖ్యానించారు. డ్రైవర్ వృత్తిలో కొనసాగుతున్న ప్రతి డ్రైవర్ కంటి పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించుకోవాలన్నారు. కంటి పరీక్షలు నిర్వహించుకుంటే తమ లోపాలను సరిదిద్దుకోవచ్చని ఈ సందర్భంగా ఆయన డ్రైవర్లకు గుర్తు చేశారు. అదేవిధంగా డ్రైవర్ వృతిలో గుర్తు చేశారుకొనసాగుతున్న వారు తమ కంటిచూపుపై ప్రత్యేక దృష్టి సారించాలని డ్రైవర్లకు కోరారు. కంటి చూపు శిబిరాన్ని ఏర్పాటు చేసిన ఆప్టిమెట్రీషియన్ ను అభినందించారు. ఉచిత కంటి శిబిరంలో సీఐ నాగరాజు, ఎస్సై సద్దాం హుస్సేన్, డివిజన్ పరిధిలోని అన్ని మండలాల ఎస్సైలు పోలీస్ శాఖ సిబ్బంది డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# అమరగిరి గ్రామానికి రోడ్డు నిర్మాణం ఎప్పుడు

**కొల్లాపూర్ ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి**
అమరగిరి గ్రామానికి రోడ్డు నిర్మాణం పనులు ఎప్పుడు జరుగుతాయనిస్థానిక ప్రజలు గ్రామ యువకుడు భరత యాదవ్ ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా రు. 2025 సంవత్సరం ఫిబ్రవరి 8వ తారీకు రోజున కొల్లాపూర్ శాసనసభ్యులు మంత్రి జూపల్లి కృష్ణారావు అమరగిరి గ్రామానికి రోడ్డు శంకుస్థాపన చేయడం జరిగింది. ఇప్పటి వరకు కలవట్ల నిర్మాణం పూర్తి చేశారా1 కిలోమీటర్ రోడ్డు నిర్మాణం శంకుస్థాపన చేసి సంవత్సరం దాటినా కూడా రోడ్డు నిర్మాణం పనులు చేయకపోవడం వల్ల స్కూలుకు వెళ్లే పిల్లలకు బస్సు రాక తోకలకు ఇబ్బందిపడుతున్నారు. ఇప్పటికైనా మంత్రి చర్య తీసుకుని అమరగిరి గ్రామానికి రహదారి నిర్మాణం పనులు త్వరగా చేపట్టి చేసి ప్రజలకు స్కూలు విద్యార్థులకు బస్సు నడపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదేవిధంగా ఆరోగ్య సమస్యలు వస్తే కొల్లాపూర్ కు రావడానికి ప్రజలకు ఇబ్బందికరంగా ఉంది దయచేసి మంత్రి జూపల్లి కృష్ణారావు మరియు సంబంధించిన అధికారులు అమరగిరి రోడ్డు పనులను స్పందించి పూలు విద్యార్థులకు బస్సును సదుపాయాలను కల్పించాలని ప్రభుత్వాన్ని కొనియాడారు. లేనియెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అమరగిరి గ్రామ యువకుడు ఆకునమోని భరత్ యాదవ్ గ్రామ ప్రజలు స్కూలు విద్యార్థులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# అర్రైవ్ అలైవ్"తో యువతలో రోడ్డు భద్రత చైతన్యం

- ఎస్.వి డిగ్రీ కళాశాలలో టూ టౌన్ పోలీసుల అవగాహన కార్యక్రమం

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 26 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ జిల్లా టూ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో "అర్రైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం గురువారం ఎస్.వి డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు.
టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ యజాజుద్దీన్ మరియు సిబ్బంది విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు, బాధ్యతాయుత డ్రైవింగ్‌పై అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా లేన్ క్రమశిక్షణ, సరైన విధంగా ఓవర్‌టేకింగ్, హెల్మెట్ తప్పనిసరిగా ధరించడం, నాలుగు చక్రాల వాహనాల్లో సీట్ బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే ప్రమాదాలు వంటి అంశాలను వివరించారు. నాలుగు సంవత్సరాల పైబడిన పిల్లలకు కూడా హెల్మెట్ అవసరమని తెలియజేశారు.
డిఫెన్సివ్ డ్రైవింగ్ ప్రాముఖ్యతను వివరించి, ప్రమాదాలను ముందుగానే ఊహించడం, వేగ నియంత్రణ, సురక్షిత దూరం పాటించడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగాన్ని నివారించడం, వర్షం, పొగమంచు, రాత్రి వేళల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.
విద్యార్థులు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి తమతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడాలని పోలీసులు పిలుపునిచ్చారు. యువతలో రోడ్డు భద్రతపై చైతన్యం పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా కొనసాగించనున్నట్లు పోలీసులు తెలిపారు.



## నేడు తూడుకుర్తి సబ్ స్టేటస్ పరిధిలో విద్యుత్ అంతరాయం

-ఏ.ఈ మాన్య నాయక్

**నాగర్ కర్నూల్ : ఫిబ్రవరి 16ప్రజా జ్యోతి**
నాగర్ కర్నూల్ మండల పరిధిలోని తూడుకుర్తిసబ్ స్టేషన్ లో నేడు శు క్రవారం (27.02.2026)ఉదయం 11.30 నుండి సాయంత్రం 5:00 వరకు 33/11ఖఎ సబ్ స్టేషన్ లో మైంటనెన్స్ కారణంగాసబ్ స్టేషన్ కి సంబంధించి ఫీడర్స్ అన్నీ ఆఫ్ లో ఉంటాయిని ఈ కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అందువల్ల తుడుకుర్తి,భాగ్యనగర్ కాలనీ,రామ్ రెడ్డి పల్లి తండా,సల్కర్ పేట్ గ్రామాల విద్యుత్ వినియోగదారు గమనించి సహకరించాలని నాగర్ కర్నూల్ విద్యుత్ శాఖ
ఏ.ఈ మాన్య నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

## మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో బాధ్యతల స్వీకరణకు సన్నాహాలు పూర్తి

- నేడు మేయర్, డిప్యూటీ మేయర్ ప్రమాణ స్వీకార మహోత్సవం



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 26 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో నూతనంగా ఎన్నికైన మేయర్, డిప్యూటీ మేయర్ బాధ్యతల స్వీకరణ మహోత్సవం ఫిబ్రవరి 27 శుక్రవారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించనున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన మేయర్ మమత మరియు డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, మహబూబ్‌నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జడ్చర్ల శాసన సభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి, దేవరకద్ర శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి పాల్గొననున్నారు.
మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, రూరల్ ఉ అర్బన్ మండల అధ్యక్షులు, మహిళా నాయకులు, ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సెల్ ప్రతినిధులు, కాంగ్రెస్ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. అలాగే పత్రికా విలేకరులు, మీడియా ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

## మందు బాబులకు అడ్డగా పశు వైద్య శాల

**ఎర్రవల్లి/ఇటిక్యాల: (ప్రజాజ్యోతి)ఫిబ్రవరి 26:**
జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం పూటన్ దొడ్డి గ్రామంలో పశు వైద్యశాలలో మందుబాబులు హల్చల్ చేస్తున్నారు,చీకటి పడిందంటే చాలు వైద్యశాల ఆవరణలో మద్యం విచ్చలవిడిగా సేవించి,కలి సీసాలు ఆహార పదార్థాలు పడేస్తున్నారు,పలుమార్లు బాగు చేసినప్పటికీ తాగుబోతు ల ఆగడాలతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, మందుబాబుల ఆగడలను అరికట్టేందుకు పోలీసులు వారిపై చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బంది గ్రామ ప్రజలు కోరుతున్నారు..





# 4వ వార్డు లో దోమల నివారణకు ఫాగింగ్





**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి):**
మఖ్తల్ మున్సిపాలిటీలోని 4వ వార్డులో విపరీతమైన దోమలతో వార్డు ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టినట్లు స్థానిక వార్డు కౌన్సిలర్ కావలి నరసింహా తెలిపారు. గురువారం సాయంత్రం దోమల బెడద తీవ్రంగా ఉండటంతో వార్డు ప్రజలు డెంగు మలేరియాకు గురికాకుండా ముందస్తు చర్యలలో భాగంగా వార్డు కౌన్సిలర్ కావలి నరసింహా మున్సిపల్ సిబ్బందితో ఫాగింగ్ యంత్రం సాయంతో వీధుల్లో నివారణ చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రతి ఒక్కరూ దోమలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని, చెత్తను ఇంటి బయట పారవేయకుండా చెత్త బండిలో వేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు డ్రైనేజీలలో చెత్త చెదారం లేకుండా మున్సిపల్ సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారని, ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. దోమల నివారణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక నాయకులు కుర్వ లింగం, మాజీ వార్డు మెంబర్ వెంకటేష్,నాగరాజు, రిపోర్టర్ తిరుపతి వెంకటేష్,నవీన్,బూత్ కమిటీల సభ్యులు టింగిలి నవీన్,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి: చిన్నంబావి మండల ఎస్సై నాగరాజు






**రహదారి భద్రతపై వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించిన ఎస్సై**

వనపర్తి జిల్లా చిన్నంబావి మండల కేంద్రంలో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని మండల ఎస్సై నాగరాజు అన్నారు. గురువారం సాయంత్రం మండల చౌరస్తాలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించిన ఆయన,వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రతి వాహనదారుడు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, సంబంధిత వాహనానికి ఆర్‌సీ పత్రాలు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని తెలిపారు. కార్లలో ప్రయాణించే వారు సీటు బెల్టు ధరించకపోతే జరిమానా విధించబడుతుందనిరోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నిబంధనలు పాటించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వాహనదారులతో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఎస్సైతో పాటు పోలీసు సిబ్బంది జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ పాలకవర్గం

**-పట్టణ ప్రజలకు మెరుగైన సేవసలు అందించాలి**
**-పాలకవర్గం సంసన్వయంతో పనిచేయాలి**
**-ఎమ్మెల్యే డా.రాజేష్ రెడ్డి**

**నాగర్ కర్నూల్: ఫిబ్రవరి 26ప్రజా జ్యోతి**
నాగర్ కర్నూల్ మున్సిపల్ కార్యాలయంలోగురువారం ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి సమక్షంలో నూతన పాలకవర్గం మైనారిటీ, హిందూ,క్రిస్టియన్ మత పెద్దల ఆశీర్వాదంతో భాధ్యతల స్వీకారం చేశారు.ఈ సందర్బంగా ఈ మున్సిపల్ చైర్మన్‌గా తీగల సునేంద్ర కుమార్,వైస్ చైర్మన్‌గా బాదం రమేష్ బాధ్యతలు స్వీకరించారు.అనంతరం నూతన కౌన్సిల్ సభ్యులు






కూడా తమ తమ బాధ్యతలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ కర్నూల్ పట్టణ అభివృద్ధికి నూతనపాలకవర్గం సమన్వయంతో పని చేసి ప్రజలకు మెరుగైన సేవలందించాలని,పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి,శుభ్రత,తాగునీరు,రోడ్ల నిర్మాణం వంటి వివిధ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు పాలకవర్గం కృషిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలోమార్కెట్ చైర్మెన్ రమణా రావు,ప్రజాప్రతినిధులు, అధికారులు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బృందావన్ క్లాసిక్ గార్డెన్‌లో వైభవంగా వివాహ వేడుక

**నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 26 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
మహబూబ్‌నగర్ నగరంలోని బృందావన్ క్లాసిక్ గార్డెన్‌లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి కుమార్తె వివాహ వేడుక వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులు చిరంజీవి భూమికా రెడ్డి, చిరంజీవి శివతేజా రెడ్డిని ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. వివాహ వేడుకకు ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సీజే బెనహర్, కార్పొరేటర్లు, నాయకులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# ధ్వజ స్తంభ ప్రతిష్ట మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి



**కొల్లాపూర్ ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి**
తెల్లరాళ్లపల్లి తాండ లో శ్రీశ్రీ శ్వేతాచల శ్రీనివాస స్వామి విగ్రహ. ధ్వజ స్తంభ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ శాసనసభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి.పాన్ గల్ మండలం తెల్లరాళ్ళపల్లి తాండా గ్రామస్థుల ఆహ్వానం మేరకు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్వేతాచల శ్రీనివాస స్వామి ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మరియు ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం లో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకొని గ్రామ ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో పాడి పంటలతో కళకళలాడాలని స్వామి వారిని ప్రార్థించడం జరిగింది. కార్యక్రమంలో వారితో పాటు మండల మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## కుమ్మెర ఘటనపై స్పందించిన డి ఎస్ పి శ్రీనివాస్

**-ముందస్తు సమాచారం ఇవ్వకుండానే బాధితులను తీసుకెళ్లిన ఘటన**

**నాగర్ కర్నూల్ : ఫిబ్రవరి 26ప్రజా జ్యోతి**
కుమ్మెర జాతర ఘటనపై డి.ఎస్.పి బుర్రి శ్రీనివాస్‌స్పందించారు.గురువారం సాయంత్రం మీడియాతో మాట్లాడుతూ ధర్మ సమాజ్ పార్టీ నాయకులు రఘు,సాయి బాధితులను పోలీసులు,రెవెన్యూ అధికారులు వారించినా వినకుండా ముందస్తుసమాచారం ఇవ్వకుండానే అందరూ చూస్తుండగానే వాహనంలో తీసుకెళ్లారనిఘటనపై అధికారుల ఆందోళన వ్యక్తం చేసారని డి ఎస్ పి తెలిపారు.సంఘటనపై సమగ్ర విచారణ కొనసాగుతోందని బాధితుల ఆచూకీ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకునే అంశంపై పరిశీలన కొనసాగుతోందని వెల్లడింపు.

